క్లుప్తంగా

నేడు డయల్ యువర్ కమిషనర్

కాకినాడ సిటీ: నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాలు ఈ నెల ఆరో తేదీ సోమవారం నిర్వహిస్తున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా వచ్చే సమస్యలను నమోదు చేసుకుంటారన్నారన్నారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో నేరుగా నగర ప్రజలు అందించే సమస్యల అర్జీలను స్వీకరిస్తామని కమిషనర్ భావన తెలిపారు. నగర ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు పయనం

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): మహారాష్ట్రలోని జల్గాన్‌లో ఈ నెల 6 నుంచి 9 వరకూ జరిగే జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ సాఫ్ట్‌బాల్ పోటీలకు గొల్లపాలెం జెడ్పీ పాఠశాల విద్యార్థులు ఆదివారం పయనమయ్యారని పాఠశాల పీడీ సునీల్ తెలిపారు. ఎంపికైన వారిలో పదో తరగతి విద్యార్థి దేగల వీరపవన్, 9వ తరగతి విద్యార్థి దడాల సంజన ఉన్నారన్నారు. అనంతపురంలో నవంబర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొని ప్రతిభ కనబరిచారని తెలిపారు. వీరిని పాఠశాల హెచ్‌ఎం సుశీల మణి, కొలిశెట్టి సత్యం, సర్పంచ్ పి.ప్రసన్న మౌనిక, ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరి వాసు రెడ్డి అభినందించారు.

మద్యం విక్రయాలు, సినిమా ధరల పెంపు దారుణం

బోట్‌క్లబ్: మద్యం వ్యసనాన్ని ఆసరాగా చేసుకుని నూతన సంవత్సరంలో అర్ధరాత్రి దాటే వరకూ మద్యం విక్రయాలకు అనుమతించడం దారుణమని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మద్యం దుకాణాల వద్ద తాగుడును పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పండగల సందర్భంగా సినీ నటుల అభిమానాన్ని ఆసరాగా చేసుకుని బెనిఫిట్ షో పేరిట ఇతరత్రా టిక్కెట్ ధరలు పెంచడం ఆదనంగా ప్రతి రూపాయికి 18 పైసలు జీఎస్‌టీ ఆదాయం ప్రభుత్వానికి వస్తుందని ప్రేక్షకులపై రుద్దుతున్న తీరు దారుణమన్నారు. గేమ్ చేంజర్ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తూ శనివారం రాత్రి సీతానగరం వద్ద వ్యాన్ ఢీకొని మృతిచెందిన కాకినాడకు చెందిన తోకాడ చరణ్, అరవపల్లి మణికంఠ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, చిత్ర యూనిట్ సభ్యులను కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్ రాముకు సత్కారం


రామును సత్కరిస్తున్న మాజీ సర్పంచ్ తాతీలు, టీపీ ప్రకాష్, వేతనదారులు

కరప: ఫీల్డు అసిస్టెంట్ వాసంశెట్టి రామును ఉపాధి పథకం వేతనదారులు సత్కరించి, తమఅభిమానాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన రాము 17 ఏళ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేసి, గతేడాది పంచాయతీ కార్యదర్శిగా ప్రభుత్వ ఉద్యోగం రావడంతో ఫీల్డు అసిస్టెంట్‌కు రాజీనామా చేశారు. స్థానిక కొత్తపేట వీధికి చెందిన ఉపాధి వేతనదారులు ఆదివారం రైతు సేవాకేంద్రం వద్ద టెక్నికల్ మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, అసిస్టెంట్ కేజే ప్రకాష్ అధ్యక్షతన ఆయనను సత్కరించారు. వేతనదారుల సంఘం అధ్యక్షుడు మాదవరపు వెంకటేశ్వరరావు, అయ్యప్ప, వీరబాబు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్‌ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజినల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004

ఫ్లెక్సీబుల్ సిటీ

- స్మార్ట్‌సిటీని పాడుచేస్తున్న ప్రజాప్రతినిధుల ప్రకటన ఫ్లెక్సీలు
- ఊరంతా బ్యానర్లు, హోర్డింగ్‌ల మయం
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్


కాకినాడ నగరంలో ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

కాకినాడ: స్మార్ట్‌సిటీ ఫ్లెక్సీ సిటీగా మారిపోయింది. నగరంలో ఏ మూల చూసినా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు సంబంధించిన హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, బ్యానర్లే కనిపిస్తున్నాయి. చివరకు విద్యుత్ స్తంభాలను సైతం వదలకుండా ఇష్టారాజ్యంగా వెలుస్తున్న ఫ్లెక్సీలు నగర సుందరీకరణకు అవరోధంగా మారడంతో పాటు కొన్నిచోట్ల ప్రమాదభరితంగా తయారవుతున్నాయి. కాకినాడ నగరాన్ని ఫ్లెక్సీ ఫ్రీ సిటీగా చేస్తామంటూ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి చేసిన ప్రకటన ఆచరణలో మాత్రం కనిపించడం లేదు. వివరాల్లోకి వెళ్తే...

కాకినాడ సుందరీకరణను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతాన్ని ఫ్లెక్సీ ఫ్రీ సిటీగా చేస్తామంటూ కలెక్టర్ ప్రకటించారు. కొన్ని ప్రాంతాలను ఇప్పటికే ఫ్లెక్సీ ఫ్రీ జోన్ ప్రాంతాలుగా నిర్ధారించారు. అయితే ఈ ఆదేశాలు, నిర్ణయాలు అమలులో కనిపించడం లేదు. ప్రధాన ప్రాంతాల నుంచి చిన్నచిన్న వీధుల వరకు వందల కొద్దీ ఫ్లెక్సీలు, బోర్డులు ఇష్టారాజ్యంగా వెలుస్తున్నాయి. **తమ నాయకులకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలతో పాటు పలు సందర్భాలను లక్ష్యంగా చేసుకుని కింది స్థాయి కేడర్** పెడుతున్న ఫ్లెక్సీలు, బ్యానర్లు రోజురోజుకి శృతి మించిపోతున్నాయి. ప్రధానంగా విద్యుత్ స్తంభాలను కూడా వదిలిపెట్టకుండా పెద్ద బోర్డులు పెట్టడంతో రహదారులు ఇరుకుగా మారి ట్రాఫిక్ సమస్య తలెత్తేలా చేస్తున్నాయి. నగరంలోని ముఖ్య ప్రాంతాలైన మెయిన్‌రోడ్డు, సినిమా రోడ్డు, దేవాలయం వీధి, జవహర్ వీధి, భానుగుడి వంటి ప్రాంతాల్లో ఈ ఫ్లెక్సీలకు అడ్డూ, అదుపూ లేకుండా పోతోంది. ఇక జగన్నాథపురం, అన్నమఘాటీసెంటర్, చార్టీస్, కల్పనా సెంటర్, డైరీ ఫారం వంటి ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. నియంత్రించాల్సిన నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం అధికార పార్టీ నేతలకు ఎదురుచెప్పలేక మిన్నకుండిపోతోంది. కొన్నిచోట్ల ప్రమాదభరితంగా నిలుస్తున్న హోర్డింగ్‌లు ప్రజల ప్రాణాలకు ముప్పుకలిగించేలా ఉన్నాయి.

అమలు కాని ఫ్లెక్సీ ఫ్రీ సిటీ

నగరాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఏర్పాటైన ఫ్లెక్సీ ఫ్రీ సిటీ ఫ్లెక్సీ ఫుల్ సిటీగా మారిపోయింది. ఆ ప్రకటన కొద్ది రోజులకే పరిమితమైంది. ఆ తరువాత యథారాజా, తథా ప్రజా అనే రీతిలో రాజకీయ పార్టీ నేతల అనుచరులు ట్రాఫిక్ ఐలాండ్‌లను, దేశ నాయకుల విగ్రహాలను సైతం వదలకుండా బ్యానర్లతో నింపేస్తున్నారు. కూటమి పార్టీ నేతల వైఖరితో కూటమి నేతల కార్యకర్తలకు అడ్డు చెప్పలేక, జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలు చేయలేక టౌన్‌ప్లానింగ్ విభాగం తలలు పట్టుకుంటోంది.

నిబంధనలు ఏవీ...?

కాకినాడ నగరాన్ని ఫ్లెక్సీ ఫ్రీ సిటీగా ప్రకటించిన అధికార యంత్రాంగం అమలుకు సంబంధించి ఇప్పటి వరకు సరైన విధి విధానాలు రూపొందించలేకపోయింది. ఫ్లెక్సీలు పెట్టాలంటే ఎలా అనుమతి తీసుకోవాలి? అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తే ఏం చేయాలి? ఎంత పెనాల్టీ విధించాలి? వంటి అంశాలపై ఇప్పటికీ స్పష్టత లేకపోయింది. మరో వైపు ఇష్టారాజ్యంగా వెలుస్తున్న ఫ్లెక్సీలను నియంత్రించేందుకు నగరపాలక సంస్థ వద్ద సిబ్బంది కొరత కూడా ఉండడంతో అమలుకు నోచుకోవడంలేదు. దీనిపై ఏసీపీ వరహాలబాబును వివరణ కోరగా అనుమతి లేని ఫ్లెక్సీలను తొలగిస్తామని, ఫ్లెక్సీలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

కేసు నమోదు చేయాలి



స్మార్ట్‌సిటీ రోజురోజుకి ప్రమాదాలకు తావిచ్చే ఫ్లెక్సీ సిటీగా మారిపోతోంది. టౌన్ ప్లానింగ్ విభాగం దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలి. అవసరమైన సిబ్బందిని నియమించి ప్రతి రోజు డ్రైవ్ నిర్వహించి ఎప్పటికప్పుడు ఫ్లెక్సీలు తొలగించాలి. ఉత్తర్వులు ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు చేసి జరిమానాలు విధించాలి.

– దూసర్లపూడి రమణరాజు, సామాజిక వేత్త, కాకినాడ

ఎసిటాబ్యులంతో విరిగిన ఎముకల్లో కదలిక


సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ శశి

కాకినాడ క్రైం: నడవలేని వారిని కూడా అధునాతన శస్త్రచికిత్సతో నడిపించవచ్చని ఆర్ఎంసీ ఆర్థోపెడిక్స్ హెచ్‌వోడీ డాక్టర్ ఎంపీఆర్ విఠల్ తెలిపారు. ఆదివారం జీజీహెచ్‌లో ఎసిటాబ్యులం శస్త్రచికిత్స విధానాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ లావణ్య కుమారి ఆధ్వర్యంలో డాక్టర్ విఠల్ పర్యవేక్షణలో నిర్వహించిన సదస్సులో నిపుణులు మాట్లాడుతూ, ఎముకల అమరికలో తలెత్తిన లోపాలను సరిదిద్దేందుకు ఎసిటాబ్యులం ఫ్రాక్చర్ ఫిక్సేషన్ ప్రక్రియ దోహదపడుతుందని తెలిపారు. విరిగిన ఎముకలో కదలిక తీసుకువచ్చేందుకు ఎంతో సహకరిస్తుందన్నారు. ఈ సదస్సులో ఆర్థోపెడిక్ ఆపరేషన్ థియేటర్లలో జరుగుతున్న శస్త్రచికిత్సను డాక్టర్ సందీప్ పర్యవేక్షణలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. సదస్సు నిర్వహణను అభినందిస్తూ ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశి మాట్లాడారు. కార్యక్రమంలో జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసన్, ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్, ఆర్థోపెడిక్ నిపుణులు వై.నాగేశ్వరరావు, బీఎస్ఎస్ వెంకటేశ్వర్లు, ఎస్.జగన్మోహన్, ఆదిత్య కృష్ణ, రేడియాలజీ నిపుణుడు డాక్టర్ కె.వెంకటరమణ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావానికి తరలిన జనం


అరట్లకట్టలో విజయవాడకు బయలుదేరిన హైందవులు


కరపలో బస్సుకు జెండా ఊపుతున్న సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు

కరప: విజయవాడలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావానికి మండలంలోని 23 గ్రామాల నుంచి 12 బస్సులలో ఆదివారం ఉదయం హైందవ సైన్యం బయలుదేరి వెళ్లినట్టు సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ పడాల రఘు తెలిపారు. హైందవ శంఖారావాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి హిందువులంతా తరలి రావాలన్న విశ్వహిందూ పరిషత్ పిలుపు మేరకు బస్సులలో వెళ్లే ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. అరట్లకట్టలో విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధి వెలుగుబంట్ల శ్రీనివాస్, కరపలో సమరసత సేవా ఫౌండేషన్ మండల మహిళా కన్వీనర్ పేకేటి లక్ష్మీకాంతం, కాదా సత్యనారాయణ, నడకుదురులో గుండు విశ్వనాథం, ముత్యాల శ్రీనివాస్, పెనుగుదురులో రవి, పుట్టా వీరప్రసాద్ గాంధీ, వేళంగిలో జిల్లా మహిళా సహ కన్వీనర్ వాసంశెట్టి సూర్యవతి, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు జెండా ఊపి బస్సులను తరలించారు.

సోమకాసుర సంహారం-మత్స్యపురాణ వైశిష్ట్యం


కార్యక్రమంలో మాట్లాడుతున్న విశ్రాంత తెలుగు పండితులు దీక్షితుల సుబ్రహ్మణ్యం

బోట్‌క్లబ్: అవగాహన రాహిత్యంతో సోమకాసురుడు మింగిన వేదాలను విష్ణుమూర్తి మహా మత్స్యావతారుడై రక్షించడం మత్స్యపురాణంలో ప్రధాన విషయమని విశ్రాంత తెలుగు పండితులు దీక్షితుల సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక రామారావుపేటలో ఆదివారం గొట్టుముక్కల వెంకట సత్యనరసింహశాస్త్రి అధ్యక్షతన అష్టాదశ పురాణ పరిచయం నిర్వహించారు. యుగాంత ప్రళయం, మహా మత్స్య సాయంతో ప్రళయానంతర సృష్టి జరగడం, ముక్త క్షేత్రమైన వారణాసి విశేషాలు, వివిధ దానాలు, వాటి ఫలితాలు మత్స్యపురాణ విశేషాలన్నారు. గొట్టుముక్కల నరసింహశాస్త్రి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి ఇదే వేదికపై ఒక్కొక్క పురాణంపై ప్రతి ఆదివారం సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకూ పరిచయ ఉపన్యాసాలను సాగుతాయని, ప్రతి ఒక్కరూ ఈ ఉపన్యాసాలను వింటూ తమ పురాణ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కాకరపర్తి దుర్గాప్రసాద్, కాశీభొట్ల సత్యనారాయణ, సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

కరప మండల గ్రామ సర్పంచ్‌లు, గ్రామకార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	డేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	సవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్సెళ్ల శ్రీనివాసరావు	8688433626	పిఎస్‌వీఆర్ బ్రహ్మానందం	9912697957
జెడ్.భావారం	కొత్త నాగలక్ష్మి	9014074678	వి.శ్రీదేవి	9490710952
పెనుగుదురు	రెడ్డిపల్లి వెంకటమాధవి	8498033555	బి.చంద్రకళ	7036554234
గురజనాపల్లి	అనుసూరి శ్రీనివాసరావు	9640273737	ఎంవీఎస్ఎస్ఎన్ సురేష్	9949859045
కొంగోడు	నక్కా అప్పలస్వామి	9494106999	పి.వీరభద్రరావు	7702400927
వేములవాడ	కమిడి మంగాదేవి	9959570866	పి.ఉమామహేశ్వరి	9848914135
ఉప్పలంక	బొమ్మిడి నయోమి	6305247836	ఎం.భవాని	7989606142

రిజిస్ట్రేషన్ శాఖలో అధికారులు ఫోన్ నెంబర్లు..

కాకినాడ జిల్లా పరిధిలో:ఉమ్మడి జిల్లా అధికారులు, కాకినాడ జిల్లా సబ్‌రిజిస్ట్రార్లు....

ఉమ్మడి జిల్లా డీఐజీ	బి.శివరామ్	(7093921397)
ఉమ్మడి జిల్లా మార్కెట్ అండ్ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్	జె.జయలక్ష్మి	(7093921417)
కాకినాడ జిల్లా రిజిస్ట్రార్	కె.ఆనందరావు	(7093921399)
కాకినాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1	ఆర్.వి .రామారావు	(7093921405)
కాకినాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-2	పి.ఎస్.వి.ఎస్.ఎస్.వీరభద్రరావు	(7093921406)
సర్పవరం సబ్‌రిజిస్ట్రార్	వి.శ్రీనివాస్	(7093921413)
జగ్గంపేట సబ్‌రిజిస్ట్రార్	సీహెచ్.రమేష్‌బాబు	(7093921404)
పెద్దాపురం సబ్‌రిజిస్ట్రార్	పి.విజయలక్ష్మి	(7093921408)
పత్తిపాడు సబ్‌రిజిస్ట్రార్	వి.వి.డెనియల్	(7093921410)
సామర్లకోట సబ్‌రిజిస్ట్రార్	బి.వి.వి సత్యనారాయణ	(7093921412)
పిఠాపురం సబ్‌రిజిస్ట్రార్	వి.రమాదేవి	(7093921409)
తాళ్లరేవు సబ్‌రిజిస్ట్రార్	పి.శారద	(7093921415)
తుని సబ్‌రిజిస్ట్రార్	టి.సుబ్బారెడ్డి	(7093921416)
కాకినాడ డీఐజీ కార్యాలయంకు సబ్‌రిజిస్ట్రార్	ఆర్.శ్రీనివాసరావు	(7093921398)
కాకినాడ మార్కెట్ అండ్ ఆడిట్ సబ్‌రిజిస్ట్రార్	ఎ.శ్రీనివాస్	(9848453534)
కాకినాడ చిట్ సబ్‌రిజిస్ట్రార్	ఎ.సునందశ్రీ	(7093921400)

వేంకటేశ్వర అలంకరణలో సీతారామస్వామి



బోట్‌క్లబ్: ధనుర్మాస వ్రత మహోత్సవాలు, రజిత దశావతార అలంకార ఉత్సవాల్లో భాగంగా స్థానిక మెయిన్ రోడ్డులోని సీతారామస్వామి ఆదివారం వేంకటేశ్వరస్వామిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి ఉదయం అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

విశ్వవిరాట్‌గా వేణుగోపాలస్వామి




ధనుర్మాస వ్రత మహోత్సవాలు, రజిత అలంకార ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక దేవాలయంవీధిలోని రుక్మిణీబీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారు విశ్వవిరాట్ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం దాతల సహకారంతో 2 వేల మంది భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ ఈఓ రాపర్తి రాజేశ్వరరావు ఏర్పాట్లు చేశారు.

చలికాలంలో అనారోగ్య సమస్యలు


ఆరోగ్య అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ సువర్ణరాజు

కాకినాడ రూరల్: ఉష్ణోగ్రతల్లో మార్పులతో చలికాలంలో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సువర్ణరాజు పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో చలికాలంలో తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఉష్ణోగ్రతల్లో మార్పులతో బీపీ ఒడిదొడుకులకు లోనవుతుందన్నారు. ఆస్తమా వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉందన్నారు. రాత్రిపూట తేలికపాటి ఆహారం తీసుకోవాలని, తొందరగా నిద్రపోవాలన్నారు. కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బ్యాడ్మింటన్ పోటీలు


విజేతలతో ముఖ్య అతిథి టూటౌన్ సీఐ అప్పలనాయుడు తదితరులు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): సంక్రాంతి సంబరాల్లో భాగంగా కాకినాడ టూటౌన్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం రామారావుపేటలోని శ్రీ బ్యాడ్మింటన్ కోర్టులో నిర్వహించిన పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీలలో 12 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి టూటౌన్ సీఐ ఎం.అప్పలనాయుడు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువత సంప్రదాయ క్రీడలు ఆడుతూ పెడదోవ పట్టకుండా ఉండాలనే ఉద్దేశంతో ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి స్థానంలో జవహర్–శశి జట్టు, ద్వితీయ స్థానంలో అశోక్–రాజేష్ జట్టు, తృతీయస్థానంలో శ్రీవాస్–వినయ్ జట్లు నిలిచాయి. విజేతలకు అప్పలనాయుడు బహుమతులు అందజేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి వీసీ మురళీకృష్ణ, రెక్టార్ కేవీ రమణ

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకే ఇంజినీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం అలుమ్నీ ఆడిటోరియంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి వీసీ మురళీకృష్ణ హాజరై మాట్లాడుతూ పూర్వవిద్యార్థులు చదువుకున్న కళాశాల అభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం 2025–26కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అంతకు ముందు వర్సిటీ పరిపాలన భవన ప్రవేశద్వారంలో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి విగ్రహాన్ని ఇన్‌చార్జి వీసీ మురళీకృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెక్టార్ కేవీ రమణ, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వి.రవీంద్ర, డైరెక్టర్ బి.బాలకృష్ణ, ప్రిన్సిపాల్ ఎన్.మోహనరావు పాల్గొన్నారు.

ఆదివాసీ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ


ఆదివాసీ ఉద్యోగుల డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

కాకినాడ సిటీ: అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ–2025 డైరీని ఆదివారం ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. స్థానిక జగన్నాథపురం అన్నమఘాటీ సెంటర్‌లోని స్వర్గీయ మీసాల కోట మావుళ్లయ్య కమ్యూనిటీ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచనా విధానాన్ని బహుజన భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లేలా సంఘం కృషి చేస్తుందన్నారు. తమ సంఘానికి మండల, జిల్లా స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బహుజన భావజాల సిద్ధాంతకర్త పాలపర్తి బాలాజీ, అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవరకొండ సాంబశివరావు, జాతీయ ట్రెజరర్ రాచగిరి మధుసూదనరావు, ఫైనాన్స్ సెక్రటరీ సింగం బేబీరాణి, కృష్ణా జిల్లా అధ్యక్షుడు దేవరకొండ సురేష్, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు రమేష్, నేషనల్ జాయింట్ సెక్రటరీ భోగేశ్వరరావు, కాకినాడ అధ్యక్షుడు యమలపల్లి రాజు, కోనసీమ అధ్యక్షుడు యమలపల్లి ఎల్లయ్య, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు డోకుబుర్ర భద్రం, అమలదాసు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం


సామర్లకోట-కాకినాడ రోడ్డులో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహన చోదకులు

సామర్లకోట: స్థానిక కాకినాడ రోడ్డులో ఆదివారం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కాకినాడ రోడ్డులో మాధవపట్నం శివారు నుంచి వీకే రాయపురం వరకు అడుగడుగునా గోతులు ఏర్పడటంతో ఆదివారం ట్రాఫిక్ ఉండదనే లక్ష్యంతో గోతులు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాంతో కాకినాడ రోడ్డులో వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ స్తంభించింది. దాంతో వాహన చోదకులు గంట సేపు ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆదివారం కావడంతో అనేక మంది తమ తమ కుటుంబ సభ్యులతో షాపింగ్‌లకు బయలుదేరి ట్రాఫిక్‌లో చిక్కుకుని సకాలంలో గమ్యాలకు చేరుకోలేకపోయారు. ట్రాఫిక్ ఎస్సై గరగారావు తన సిబ్బందితో వచ్చి ముత్యాలమ్మ ఆలయం సమీపంలో అచ్చంపేట ఫ్లైఓవర్ మీదుగా వాహనాలను అచ్చంపేట జంక్షన్‌కు తరలించి ట్రాఫిక్‌కు క్రమబద్ధీకరించారు.

137 మంది బైండోవర్

కాకినాడ క్రైం: రేషన్ బియ్యం విక్రయదారులపై పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. గత నెల నుంచి ఆదివారం వరకూ మొత్తం 137 మందిని బైండోవర్ చేశామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరు గతంలో బియ్యం అక్రమ రవాణాకు పాల్పడ్డారన్నారు. వీరిని బైండోవర్ చేయడం ద్వారా బియ్యం అక్రమ రవాణాకు చెక్ పెట్టే చర్యలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న ఫ్లాష్‌మాబ్


నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

బాలాజీచెరువు: విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీయడానికి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ ఆదివారం ఎస్ఆర్ఎంటీ మాల్‌లో ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, విచిత్ర వేషధారణలతో చక్కని నృత్య ప్రదర్శన చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ వందన బోత్రా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక స్పృహ ఉండాలనే ఉద్దేశంతో ప్రజలను చైతన్యపరిచేందుకు విద్యార్థులతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.